# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 2 ఆగస్టు 2024 | పేజీలు 8



కూల్చివేసిన అక్రమ నిర్మాణంలో మళ్ళీ మూడు షెట్టర్లు నిర్మించిన వైనం..

# కూల్చిన చోటనే..!
# కౌన్సిలర్ షెడ్డు పునర్నిర్మాణం..!

**అధికారుల పాక్షిక చర్యలే..! అక్రమార్కులకు వరంగా మారుతున్న వైనం..!**

- బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 77, 78లో.. సర్వే నెం.62/1లో జూలై 3న కూల్చివేతలు..
- "జూలై 3న" కూల్చివేతలు చేపట్టిన మున్సిపల్..! నెల తిరగక ముందే "ఆగష్టు 1న" మళ్ళీ నిర్మాణం..
- టెక్ మహీంద్రా వద్ద హెచ్ఎండిఏ 100 ఫీట్ల రోడ్డులో జులై 3న కూల్చిన చోటనే మళ్ళీ షెట్టర్‌ల నిర్మాణం.
- కౌన్సిలర్ అక్రమ షెడ్డుపై..! ప్రజాప్రతినిధులా..! మజాకానా..! అంటూ స్థానికుల విమర్శలు..!
- టౌన్‌ప్లానింగ్ అధికారి సంజున విధుల్లో చేరి ఆరు నెలలు గడిచినప్పటికీ..నేటికీ నిర్లక్ష్యమే..?
- టిపిఎస్ సంజున మేడమ్ ఫోన్‌లు ఎత్తేదే లేదు.. సమాధానం చెప్పేదే లేదు..
- భారం కమిషనర్‌పై మోపి..! బదులివ్వడానికి తప్పించుకుంటున్న టౌన్‌ప్లానింగ్ అధికారి..
- పలుకుబడితో అధికారుల విధులు..! ఏం చేసినా చెల్లుబాటే అవుతుందని పలువురి ఎద్దేవా..


మాధవ్ పత్తి..
మేడ్చల్ జిల్లా బ్యూరో,

పెన్ పవర్, ఆగష్టు 1:

దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యమో..! లేక అక్రమ నిర్మాణ దారుల్లో ప్రజాప్రతినిధి ఉన్నందుకో తెలీదుకానీ.. అధికారులు, అక్రమార్కుల లక్ష్యం మాత్రం ఒక్కటే.. "మేము కూల్చివేస్తం మీరు మళ్ళీ నిర్మించుకోండి"..! అన్న పద్ధతిని అవలంబిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు.. టిపిఎస్ సంజున ఇక పర్వాలేదు, అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు బాగానే చేపడుతున్నారు అనుకునే లోపే..! బహుదూర్‌పల్లి టెక్ మహీంద్రా సమీపంలో జూలై 3న కూల్చివేసిన రెండు అక్రమ నిర్మాణాలను..! ఆగష్టు 1న పునర్నిర్మాణానికి కౌన్సిలర్ శ్రీకారం చుట్టారు..! 100 ఫీట్ల హెచ్ఎండిఏ రోడ్డుపై 3 షెట్టర్‌లు నిర్మించడం..! ఈ వ్యవహారంలో మున్సిపల్ అధికారులు సైలెంట్‌గా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది..

- బీఆర్ఎస్ కౌన్సిలర్ అక్రమ షెడ్డుకు.. కాంగ్రెస్ చోటా నాయకుడి సిఫార్సులట..! వారెవ్వా..!
- పార్టీలు వేరైనా..! అక్రమ నిర్మాణాల్లో "కాంగ్రెస్-బీఆర్ఎస్" పరస్పర సహకారం..!
- ప్రభుత్వాలు మారినా అక్రమ నిర్మాణాలు కామన్..!ప్రభుత్వ ఖజానాకు "ఓజోన్ అంత హోల్"..



గత నెల జూలై 3న మున్సిపల్ అధికారుల కూల్చివేతల.. ఫైల్ ఫోటో..



కూల్చివేసిన అక్రమ షెడ్డులో పునర్నిర్మాణ పనులు..

-2లో




# కాలనీలో రోడ్డును..! ప్లాటుగా విక్రయించి కబ్జా..!

## గాగిల్లాపూర్ చైతన్య కాలనీలో కబ్జాదారుల బరితెగింపు..

- అడ్డుకున్న స్థానికులు..! కబ్జాదారులకు అండగా ఓ బీఆర్ఎస్ నాయకుడు..!
- రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని దబాయిస్తున్న రోడ్డు ఆక్రమణ దారులు..
- నేడు మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేయ నున్నట్లు.. పెన్ పవర్ కి వివరణ..
- 2006 లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో "పడమటికి 23 ఫీట్ల రోడ్డుగా చూపిస్తుండగా..
- 2024 జూలై 22న కబ్జాదారుల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో రోడ్డు కనుమరుగు..
- అసలు వ్యక్తి మృతిచెందగా.. కుటుంబ సభ్యులతో ఈ తప్పుడు రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ..
- కాసుల కక్కుర్తితో ఎస్ఆర్‌వో చేతివాటం.. రోడ్డును రిజిస్ట్రేషన్ చేసి చేతులు దులుపుకున్న వైనం..

-3లో

# తెలంగాణలో.. స్వచ్ఛదనం.. పచ్చదనం..


## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమీక్ష..

- ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహణ..
- పారిశుధ్య నిర్వహణ.. గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం, పచ్చదనం..
- ప్రతి గ్రామం.. మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల నియామకం..
- ఇకపై ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం రోజుగా సీఎస్ ఆదేశాలు..
- వన మహోత్సవం క్రింద మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..



-4లో

# కూల్చిన చోటనే..! కౌన్సిలర్ షెడ్డు పునర్నిర్మాణం..!



By Regd. Post with Acknowledgement Due

HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
Swarnajayanthi Complex, Ameerpet,
Hyderabad -500038.

Lr.No.News Arcticle/Dundigal//PLG/MEDHMDA/2024 Date:06.02.2024

To,
The Additional Collector (ULBs),
Integrated District Office Complex,
Antaipally Village,
Shamirpet Mandal,
Medchal- Malkajgiri Dist
Telangana-500078.

Sub: HMDA – Planning – Medchal – News Article published in Pen Power with a title" Prajaprathinidulaku.. Yenni Prayojanalu- Unauthorized constructions of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits– Request to instruct the concerned to take necessary action and report compliance - Reg.

Ref: 1. Lr.No.1803/Policy /PLG/HMDA/2020, dt.19.03.2020
2. News Article published in Pen Power dt: 25.01.2024.

Vide reference to the subject and reference 2nd cited, News item published in Pen Power with a title "Prajaprathinidulaku.. Yenni Prayojanalu" regarding Unauthorized construction of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits, Medchal-Malkajgiri Dist.

In this regard, you are requested to give necessary instructions to the concerned to verify the news article and take necessary action on the unauthorized construction of sheds if any taken up in Government land in Sy.No.77,78 &131 etc of Dundigal and also instruct them to report compliance within 7 days from the date of receipt of this letter to this office so as to take further necessary action.

Encl: News Article published in Pen Power dt: 25.01.2024

Yours faithfully
Sd/-
For Metropolitan Commissioner

Copy to:
1. The Commissioner, Dundigal Municipality, Medchal- Malkajgiri Dist. Pincode-500043.
2. The Tahsildar, Dundigal- Gandimaisamma, Medchal- Malkajgiri Dist. Pincode-500043.

//t.c.f.b.o//

హెచ్ఎండిఏ టు లోకల్‌బాడి.. మున్సిపల్ చర్యలు, అయినా మళ్ళీ నిర్మాణం..



టెక్ మహీంద్రా వద్ద గత నెల జూలై 3న కూల్చివేతలు.. ఫైల్ ఫోటో..

## కూల్చివేసిన మరో అక్రమ నిర్మాణంలో మూడు షెట్టర్‌లు నిర్మించిన వైనం..

గత జూలై 3న కూల్చివేతల్లో టెక్ మహీంద్రా ఎదురుగా, "సర్వే నెం.62/1 లో..! ప్లాట్ నెంబర్ 128 160 గజాల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడం కూడా ఉంది.. ఈ నిర్మాణంపై ఓ వ్యక్తి ప్రత్యేకంగా మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.. సదరు ఫిర్యాదు దారుడు 100 ఫీట్ల రోడ్డులో ఈ నిర్మాణం చేపడుతున్నారని "2024 జూన్ 18న" లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు.. సదరు అక్రమ నిర్మాణంపై దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు పూర్తి విచారణ అనంతరం, అక్రమ నిర్మాణంగా గుర్తించిన టౌన్‌ప్లానింగ్, గత నెల జూలై 3న కూల్చివేతలు చేపట్టిన విషయం పాఠకులకు విదితమే.. ఆతర్వాత ఏం జరిగిందో ఏమో కానీ..! మున్సిపల్ అధికారుల సహకారంతోనే మూడు కమర్షియల్ షెట్టర్‌లు నిర్మించారని మాత్రం అర్థమవుతుందని ఫిర్యాదు దారులు ఆరోపిస్తున్నారు..



పెన్ పవర్
దుండిగల్ మున్సిపాలిటీలో..!కూల్చివేతల పర్వం..!
మల్లంపేట్‌లో "థర్డ్‌డే" డిమాలిషన్స్..! బహదూర్‌పల్లిలో కౌన్సిలర్ షెడ్డు కూల్చివేత..
"పెన్ పవర్" ఎఫెక్ట్..!వరుస కథనాలతో స్పందించిన దుండిగల్ కమిషనర్, టిపిఎస్..
కమిషనర్ సత్యనారాయణ ఆదేశాలతో..! టిపిఎస్ సంజునా ఆధ్వర్యంలో డిమాలిషన్స్..
- దుండిగల్ మున్సిపల్ చరిత్రలో మొట్టమొదటి గ్యాస్ కట్టర్‌లతో స్లాబులు కట్ చేస్తూ చర్యలు..
- మల్లంపేట్ మాదాసు రామచంద్ర కాలనీలో అక్రమ నిర్మాణాలపై మూడు రోజులుగా చర్యలు..
- ఇకపై మున్సిపల్ వ్యాప్తంగా నిరంతర చర్యలు ఉంటాయన్న కమిషనర్ కె.సత్యనారాయణ..
- త్వరలో గాగిల్లాపూర్ బాలరాజు రెడ్డి అక్రమ నిర్మాణంపై చర్యలు ఉంటాయన్న అధికారులు..
బహదూర్‌పల్లిలో కౌన్సిలర్ అక్రమ షెడ్డు కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు..
epaperpenpower.in
04 Jul 2024 - Page 1

జూలై 3న కౌన్సిలర్ షెడ్డు కూల్చివేతలపై పెన్ పవర్ వార్తా కథనం..

లికూల్చివేసిన అక్రమ కట్టడాల పునర్నిర్మాణంపై హెచ్ఎండిఏ- లోకల్‌బాడి అధికారులే తేల్చాలి.. "మేము పాక్షిక చర్యలు చేపడతాం.. మీరు మళ్ళీ నిర్మించుకోండి"..అనే నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున అధికారుల, ఒప్పంద సహకారాలతో ప్రభుత్వ ఖజాకు గండి కొడుతున్నారు.. మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడమని అక్రమ నిర్మాణ దారులకు హామీ ఇస్తున్నట్లు సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. హెచ్ఎండిఏ నోటీసులు, లోకల్‌బాడి చర్యలకు ఆదేశాలు.. మున్సిపల్ అధికారుల కూల్చివేతలు.. అక్రమ నిర్మాణ దారుల బరితెగింపుతో పునర్నిర్మాణం చేపట్టడం వెనుక సంబంధిత అధికారులే ప్రోత్సాహం అందిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 77, 78 టెక్ మహీంద్రా సమీపంలో (కాంపౌండ్‌ను ఆనుకుని) కౌన్సిలర్ అక్రమ షెడ్డుపై 25 జనవరి 2024న "పెన్ పవర్" దినపత్రికలో "ప్రజాప్రతినిధులకు..! ఎన్ని ప్రయోజనాలో"..! అన్న వార్తా కథనంతో హెచ్ఎండిఏ అధికారులు స్పందించారు.. హెచ్ఎండిఏ కార్యాలయం నుండి, మేడ్చల్ జిల్లా లోకల్‌బాడి కార్యాలయానికి 6 ఫిబ్రవరి 2024న రిపోర్ట్ అండ్ చర్యలకు ఆదేశిస్తూ దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కు మెమో పంపించారు.. దీంతో ఆరు నెలల సుదీర్ఘ విరామం తర్వాత, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ ఆదేశాలతో..! టౌన్‌ప్లానింగ్ అధికారి సంజున ఆధ్వర్యంలో సిబ్బంది, బహుదూర్‌పల్లిలోని బీఆర్ఎస్ కౌన్సిలర్ అక్రమ షెడ్డును గత నెల (జూలై 3న) కూల్చివేతలు చేపట్టారు.. మనది ప్రజాస్వామ్య వ్యవస్థ కనుక..! ప్రజాప్రతినిధికి లబ్దిచేకూరే విధంగా,అధికారులు పాక్షిక చర్యలతో వెళ్ళిపోయారు. అదేరోజు (జూలై 3న) హెచ్ఎండిఏ 100 ఫీట్ల రోడ్డులో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూడా అధికారులు కూల్చివేశారు..

## కూల్చివేసిన ఆ రెండు అక్రమ నిర్మాణాల్లో..! యధేచ్ఛగా పునర్నిర్మాణ పనులు..

బహుదూర్‌పల్లిలో జూలై 3న దుండిగల్ మున్సిపల్ అధికారులు కూల్చివేసిన అక్రమ నిర్మాణాలను, మళ్ళీ నిర్మించే సాహసం చేయాలంటే..! సంబంధిత అధికారుల అనుమతి అనుగ్రహం లేకుండా..! సాధ్యం కాదని అందరికీ తెలిసిందే..! బీఆర్ఎస్ కౌన్సిలర్ అక్రమ షెడ్డు నిర్మాణం విషయంలో గతంలో ఆ పార్టీ నేతల సిఫార్సులు ఉండగా..! తాజాగా పునర్నిర్మాణం విషయంలో మాత్రం..! ఓ కాంగ్రెస్ చోట నాయకుడి సిఫార్సులు ఉన్నాయని ఆరోపిస్తున్నారు.. అందుకే కూల్చివేసిన షెడ్డును, ఆగష్టు 1న కౌన్సిలర్ దగ్గరుండి షెడ్డు నిర్మాణ పనులు చేయిస్తున్నట్టు స్థానికులు తెలిపారు.. ఇక్కడ హాస్యాస్పద విషయం ఏంటంటే..! కూల్చివేసిన "బీఆర్ఎస్ కౌన్సిలర్ అక్రమ షెడ్డు పునర్నిర్మాణానికి.. ఓ కాంగ్రెస్ చోట నాయకుడు సిఫార్సులు చేయడం గమనార్హం..!

# సుప్రీంకోర్టు తీర్పుపై.. దళిత సంఘాల సంబరాలు..

## కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో అంబేద్కర్ ప్రాంగణంలో మిఠాయిలు పంచిన ఎమ్మార్పీఎస్.."

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఆగష్టు 1:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ప్రక్రియ రాష్ట్రాల వారిగా చేసుకోవచ్చని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో
ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మెస్పీ పార్టీ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు.. కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాంగణంలో స్వీట్లు పంచుకొని మరియు అమరవీరులకు, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమంలో సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, రస మల్ల యాదగిరి మాదిగ, మాట్లాడుతూ ఈ విజయం అమరవీరులకు అంకితమని తెలియజేశారు, 2004లో ఐదు మంది జడ్జిలు ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ కొట్టివేసిన తరువాత 2024లో ఏడు మంది జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకత గురించి వారు తీర్పునివ్వడం సంతోషకరమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జాతీయ నాయకులు తోకల చిరంజీవి మాదిగ, ఇసురం రమేష్, సంఘీ మహేష్, గడ్డం కురుమయ్య, మట్ట
నర్సింలు, దళిత సంఘాల నాయకులు రామడుగు సిద్దయ్య, భూదాల విజయ భాస్కర్ రావు, యాదయ్య, మహిళా నాయకురాలు నడిమి దొడ్డి సలోమీ, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు..



23 ఫీట్ల రోడ్డు అంటూ చైతన్య కాలనీలో బోర్డు ఏర్పాటు..




# కాలనీలో రోడ్డును..! ప్లాటుగా విక్రయించి కబ్జా..!

## గాగిల్లాపూర్ చైతన్య కాలనీలో కబ్జాదారుల బరితెగింపు..

- అడ్డుకున్న స్థానికులు..! కబ్జాదారులకు అండగా ఓ బీఆర్ఎస్ నాయకుడు..!
- రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని దబాయిస్తున్న రోడ్డు ఆక్రమణ దారులు..
- నేడు మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేయ నున్నట్లు.. పెన్ పవర్ కి వివరణ..
- 2006 లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో “పడమటికి 23 ఫీట్ల రోడ్డుగా చూపిస్తుండగా..
- 2024 జూలై 22న కబ్జాదారుల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో రోడ్డు కనుమరుగు..
- అసలు వ్యక్తి మృతిచెందగా.. కుటుంబ సభ్యులతో ఈ తప్పుడు రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ..
- కాసుల కక్కుర్తితో ఎస్ఆర్‌వో చేతివాటం.. రోడ్డును రిజిస్ట్రేషన్ చేసి చేతులు దులుపుకున్న వైనం..


**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 1:** అక్రమార్కుల బరితెగింపు.. సబ్ రిజిస్టార్‌ల అత్యుత్సాహంతో.. ఏకంగా కాలనీలోని రోడ్డుకు ఎసరు పెట్టారు.. మరోవైపు సబ్ రిజిస్టార్‌లు కూడా ఎంతకైనా బరితెగిస్తున్నారు.. ప్రభుత్వ భూములైనా.. పార్కు స్థలాలైనా.. అవలీలగా రిజిస్ట్రేషన్‌లు చేస్తున్నారు.. సర్వే నెంబర్ సర్కారు భూమి అయితే ఇంటి నెంబర్‌కి రిజిస్ట్రేషన్ చేస్తారు.. అదీ లేకపోతే, కోర్టు నుండి ఒక ఆర్డర్ తెచ్చుకోమని చెప్పి.. తమ చేతులకు మట్టి అంటకుండా కార్యాన్ని గట్టెక్కించడం సర్వసాధారణంగా మారింది.. అందుకు నిదర్శనం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిని మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో గత జూన్ నెల వరకు యధేచ్ఛగా అక్రమ రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ అందుకు ఉదాహరణ.. తాజాగా గాగిల్లాపూర్ చైతన్య కాలనీకి చెందిన 23 ఫీట్ల రోడ్డును ప్లాటుగా రిజిస్ట్రేషన్ చేయడం..! సబ్ రిజిస్టార్‌ల బరితెగింపుకు నిదర్శనం..

మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్ చైతన్య కాలనీకి చెందిన.. 23 ఫీట్ల రోడ్డును రిజిస్ట్రేషన్ చేసుకుని..! యధేచ్ఛగా ప్రీ కాస్ట్ సిమెంట్ పలకలతో ఫెన్సింగ్ పెట్టారని కాలనీ వాసులు ఆరోపించారు.. ఈ వ్యవహారంలో ఓ మాజీ ఎంపిటిసి భర్త చక్రం తిప్పుతున్నారని స్థానికులు తెలిపారు.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 217, 223, 224, 225, 227 లో ఓ వ్యక్తి 2006లో కొనుగోలు చేసినట్లు 595/2006 లో 186.5 చదరపు గజాలకు రిజిస్ట్రేషన్ ఉన్నట్లు ఈసీ ద్వారా తెలియజేస్తుంది.. ఉత్తరాన నైబర్స్ ల్యాండ్.. దక్షిణాన 30 ఫీట్ రోడ్డు.. తూర్పుకు ప్లాట్ నెంబర్ 1/పార్ట్.. పడమటికి 23 ఫీట్ల రోడ్డు ఉన్నట్లు 2006 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లో చూపిస్తుంది.. కానీ 2024 జూలై 22న డాక్యుమెంట్‌లో మాత్రం 23 ఫీట్ల రోడ్డును చూపించకుండా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కాలనీ వాసులు “పెన్ పవర్” ప్రతినిధితో ప్రస్తావించారు.. కొత్తగా జూలై 22న రెండు రిజిస్ట్రేషన్‌లలో..! 100 గజాల డాక్యుమెంట్ నెం.19496/2024.. మరొక డాక్యుమెంట్ 23 గజాల నెం.19497/2024.. రిజిస్ట్రేషన్‌ల రికార్డు చెబుతుంది.. సదరు ప్లాట్ యజమాని రెండు నెలల క్రితం మృతి చెందగా..! కుటుంబ సభ్యులతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని..!

2006లో ఉన్న 23 ఫీట్ల రోడ్డు, ఇప్పుడు ఏమైందని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.. కానీ ఆక్రమణ దారులు మాత్రం తమకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉందని మొండిగా కాలనీ వాసులతో వాదనకు దిగారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. రోడ్డును కబ్జా చేసి ప్లాట్‌గా విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గాగిల్లాపూర్ చైతన్య కాలనీ ప్రజలు కోరుతున్నారు


రోడ్డుకు ఫెన్సింగ్ పెడుతూ కబ్జాకు యత్నం..






| | | | | | |
|---|---|---|---|---|---|
| | Link Doct: 594/2006 Book-1 of SRO 1504 Link Doct: 14635/2005 Book-1 of SRO 1504 | | | | |
| /17 | VILL/COL: GAGILAPUR/GRAMAKANTAM W-B: 0-0 SURVEY: 217/^C 223/B D E 223/^D 224/A B C D F 225/A C 227/2 PLOT: 1/PART 2/PART HOUSE: / EXTENT: 186.5SQ.Yds Boundaries: [N]: NEIGHBOURS LAND [S] 30' WIDE ROAD [E]: PLOT NO 1/PART [W]: 23' WIDE ROAD | (R) 09-01-2006 (E) 09-01-2006 (P) 09-01-2006 | 0101 Sale Deed Mkt.Value:Rs. 55950 Cons.Value:Rs. 56000 | 1.(CL)P.JANAKI PATHI 2.(EX)M/s. PRIME LAND PROJECT INDIA LIMITED 3.(EX)REP BY S.JAWAHAR REDDY 4.(EX)RE BY SRI VENKATESWARA BUILDERS AND DEVELOPERS 5.(EX)REP BY S.RAMA RAO | 0/0 CD_Volume: 310 595/2006 [1] of SRO MEDCHAL (R.O)(1504) |
| | VILL/COL: GAGILAPUR/GRAMAKANTAM W- | | | | |

2006 రిజిస్ట్రేషన్ ఈసీలో పడమటికి 23 ఫీట్ల రోడ్డు..




| | | Date | | | |
|---|---|---|---|---|---|
| 1/17 | VILL/COL: GAGILAPUR/GAGILLAPUR W-B: 0-0 SURVEY: 217/^C 223/B 223/D 223/E 223/^D 224/A 224/B 224/C 224/D 224/F 225/A 225/C 227/2 PLOT: 2 WESTPART EXTENT: 23SQ.Yds Boundaries: [N]: NEIGHBOURS LAND [S] 30' WIDE ROAD [E]: PLOT NO. 2 PART [W]: PART OF PLOT NO. 2 PART Link Doct: 25828/2023 Book-1 of SRO 1521 Link Doct: 14635/2005 Book-1 of SRO 1504 | (R) 22-07-2024 (E) 22-07-2024 (P) 22-07-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 103500 Cons.Value:Rs. 104000 | 1.(EX)SADHU SURYAKALA 2.(EX)SADHU CHAITANYA 3.(CL)R.RAMALINGA REDDY | 0/0 19497/2024 [1] of SRO QUTHBULLAPUR(1521) |
| | VILL/COL: GAGILAPUR/GAGILLAPUR W-B: 0- | | | | |

2024 జూలైలో 23 గజాల రిజిస్ట్రేషన్ ఈసీలో రోడ్డు మాయం..



| | | | | | |
|---|---|---|---|---|---|
| | Link Doct: 14635/2005 Book-1 of SRO 1504 | | | | |
| 2/21 | VILL/COL: GAGILAPUR/GAGILLAPUR W-B: 0-0 SURVEY: 217/^C 223/B 223/D 223/E 223/^D 224/A 224/B 224/C 224/D 224/F 225/A 225/C 227/2 PLOT: 2 WESTPART EXTENT: 100SQ.Yds Boundaries: [N]: NEIGHBOURS LAND [S] 30' WIDE ROAD [E]: PART OF PLOT NO. 2/PART [W]: PLOT NO. 3 Link Doct: 25828/2023 Book-1 of SRO 1521 Link Doct: 14635/2005 Book-1 of SRO 1504 | (R) 22-07-2024 (E) 22-07-2024 (P) 22-07-2024 | 0101 Sale Deed Mkt.Value:Rs. 450000 Cons.Value:Rs. 450000 | 1.(EX)SADHU SURYAKALA 2.(EX)SADHU CHAITANYA 3.(CL)CHILAKALAMARRI MADHAVI | 0/0 19496/2024 [1] of SRO QUTHBULLAPUR(1521) |
| | VILL/COL: | | | | |

ఒకే నెలలో 2024 జులైలో 100 గజాల రిజిస్ట్రేషన్ ఈసీ..



23 ఫీట్ల రోడ్డును ఆక్రమించి ఫెన్సింగ్ పనులు..

# తెలంగాణలో.. స్వచ్ఛదనం.. పచ్చదనం..

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమీక్ష..



మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీస్) రాధికా గుప్తా ఐఏఎస్..






వీడియో సమీక్షలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి..

- **ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహణ..**
- **పారిశుధ్య నిర్వహణ.. గ్రీనరీ పెంపు లక్ష్యంగా స్వచ్ఛదనం, పచ్చదనం..**
- **ప్రతి గ్రామం.. మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల నియామకం..**
- **ఇకపై ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం రోజుగా సీఎస్ ఆదేశాలు..**
- **వన మహోత్సవం క్రింద మొక్కల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్,ఆగష్టు 1:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.. ఆగస్టు 5 నుంచి 9 వరకు రాష్ట్రంలో పారిశుధ్యం పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని సీఎస్ తెలిపారు.. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్‌ను సీఎస్ వివరించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం రోజువారీగా..

ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో, ప్రతి పట్టణ, వార్డులో స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించాలని..! ఆగస్టు 6న త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం..! ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం..! ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు..! ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు..స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ నియమించాలని సీఎస్ ఆదేశం..

## ఒక్కో గ్రామానికి, మున్సిపల్ వార్డులకు ప్రత్యేక అధికారుల నియామకం..

ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారిని, మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని, గ్రామ స్థాయి బృందంలో పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి ఆశా వర్కర్, ఇతర గ్రామస్థాయి సిబ్బంది , వార్డ్ బృందంలో స్థానిక కౌన్సిలర్ లేదా కార్పొరేటర్, వార్డు అధికారి ప్రత్యేక అధికారి, రిసోర్స్ పర్సన్స్ అధ్యక్షులు ఉంటారని సీఎస్ తెలిపారు.. గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు సమర్పించాలని పేర్కొన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు..

## సీఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో.. లోకల్‌బాడి అదనపు కలెక్టర్..

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్‌బాడిస్) రాధికా గుప్తా మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల పై ప్రణాళికలు రూపొందించామని, షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రాధికా గుప్తా, డిఎంహెచ్ఓ రఘునాథ్ స్వామి, జెడ్పీ సిఈఓ, డిపిఓ, డిఆర్‌డిఓ, మునిసిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి..

ఈ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్‌లు రెగ్యులర్‌గా పర్యవేక్షించాలని సీఎస్ శాంతికుమారి సూచించారు.. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని విజ య వంతంగా అమలు చేయాలని సీఎస్ అన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి..

అన్ని ప్రభుత్వ సంస్థలను పరిశుభ్రాంగా ఉంచి మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సీఎస్ ఆదేశించారు, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకుంటూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు, డెంగ్యూ మలేరియా జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటూ ప్రతిరోజు ఫాగింగ్ చెయ్యాలి అన్నారు..స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం – పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం – పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని సివిస్ పేర్కొన్నారు..





# అసెంబ్లీలో వీడియోలు తీసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

పోడియం వద్ద బైఠాయించిన బీఆర్ఎస్
నల్లబ్యాడ్జీలు ధరించి సభకు అంతరాయం
నిబంధనలకు విరుద్ధంగా వీడియోల చిత్రీకరణ
వీడియోలు తీసిన వారిపై చర్యలు తీసుకునే చాన్స్
అసెంబ్లీ బయట బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆందోళన
బీఆర్ఎస్ ఆఫీసుకు తరలించిన మార్షల్స్




**హైదరాబాద్ పెన్ పవర్:**అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. నల్లబ్యాడ్జీలు ధరించి సభలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కీలకమైన స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు బిల్లును మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశపెట్టిన తరుణంలో ఆందోళనకు దిగారు. స్పీకర్ పోడియం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అంతకు ముందు మహిళా ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఎమ్మెల్యేల గౌరవం, ప్రతిష్టకు భంగం వాటిల్లేలా ముఖ్యమంత్రి మాట్లాడారని, ఈ అంశంపై శాసన సభలో చర్చించాలని పేర్కొంటూ అసెంబ్లీ కార్యదర్శికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నోటీలులు అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి సబితా ఇంద్రారెడ్డిపై నిన్న చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్ద దృశ్యాలను తమ సెల్ ఫోన్లలో బంధించారు.

అయితే అలా వీడియోలు తీయడం నిబంధనలకు విరుద్ధమని స్పీకర్ చెప్పినా వినలేదు. ఎవరెవరు వీడియోలు తీశారన్న అంశాన్ని స్పీకర్ పరిశీలిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. అంతలోనే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సంబంధించిన తీర్పు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు.

బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్ రావు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూనే నిన్నటి సంఘటనను ప్రస్తావించడంతో స్పీకర్ మైక్ కట్ చేశారు. సబ్జెక్ట్ డీవియేట్ చేయొద్దని సూచించారు. దీంతో బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. అసెంబ్లీ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. మార్షల్స్ వారిని బీఆర్ఎస్ ఆఫీసుకు తరలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## కోటపల్లి వరద బాధితులను ఆదుకోవాలని.. సీఎంకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ లేఖ

ప్రాణహితకు వరదతో 3,725 ఎకరాల్లో పంట నష్టం
జీవనోపాధి కోల్పోయిన 1,985 మంది రైతులు
సాయం అందించి ఆదుకోవాలి





**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రాణహిత వరదల కారణంగా చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో పంట నష్టం జరిగిందని, రైతులు తమ జీవనోపాధి కోల్పోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ప్రాణహిత నది వరదల కారణంగా కోటపల్లి మండలంలోని 3,725 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, 1,985 మంది రైతులు తమ జీవనోపాధి కోల్పోయారని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారికి సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇసుక మేటలు వేసిన వారి పొలాల్లో వ్యవసాయం చేసుకునేలా సాంత్వన చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

## సబిత, సునీతలను అక్కలుగా భావించా... ఓ అక్క నన్ను నడిబజారులో వదిలేసింది: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**సబితా ఇంద్రారెడ్డి, సునీతారెడ్డిలను తాను సొంత అక్కలుగా భావించానని... ఒక అక్క తనను నడిబజారులో వదిలేసినా తాను ఏమీ అనలేదని, మరో అక్క కోసం తాను ఎన్నికల ప్రచారానికి వెళ్లానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారానికి వెళ్లిననాటి కేసుల్లో తాను ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నానన్నారు. తన గెలుపు కోసం ప్రచారం చేయడానికి వచ్చిన తమ్ముడిపై కేసులు ఎత్తివేయాలని ఆ అక్క ఎప్పుడైనా చెప్పారా? అని ప్రశ్నించారు.



తనను నమ్ముకొని తన వెంటే ఉన్న అక్కలు ఈరోజు మంత్రులు అయి ముందువరుసలో ఉన్నారని వ్యాఖ్యానించారు. కానీ మరో తమ్ముడిని నమ్ముకున్న అక్కల పరిస్థితి ఎలా ఉందో చూడండని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలను ఉద్దేశించి అన్నారు. మీరు నమ్ముకున్న వ్యక్తి సొంత చెల్లెలే ఇప్పుడు తీహార్ జైల్లో ఉన్నారని విమర్శించారు. ఉద్యమాల నుండి వచ్చిన ఆదివాసీల బిడ్డ సీతక్కపై బీఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టింగ్స్ చూస్తే చెప్పుతో కొట్టాలనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె ఆదివాసి బిడ్డ అని తెలిసి అవమానించారా? అని ధ్వజమెత్తారు.

**మీ ముందు కింద కూర్చోకూడదని సభకు రావడం లేదు**


అసలు కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలన్నారు. స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చి గెలిపించిందని, కాంగ్రెస్ గెలిపించిన స్పీకర్‌ను 'అధ్యక్షా' అనడం ఇష్టం లేకే కేసీఆర్ సభకు రావడం లేదని ఆరోపించారు. మీ ముందు కింద కూర్చోవడం ఇష్టం లేకే కేసీఆర్ ఈ సభకు రావడం లేదనుకుంటున్నాం అని స్పీకర్‌ను ఉద్దేశించి అన్నారు. దళితులకు సీఎం పదవి ఇస్తానని కేసీఆర్ మోసం చేశారని, ఓ దళిత బిడ్డను ఉపముఖ్యమంత్రి చేసి అవమానకరంగా బర్తరఫ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను అవమానించిన కేసీఆర్ నోటి నుంచి... ఓ దళిత స్పీకర్‌ను 'అధ్యక్షా' అనే స్థాయికి కాంగ్రెస్ తీసుకువచ్చిందన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ: మంచి ఆశయంతోనే స్కిల్ యూనివర్శిటి ఏర్పాటు: మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా స్కిల్ డెవలప్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బీజేపీ, ఎంఐఎం సభ్యులు మంచి సలహాలు ఇచ్చారంటూ.. విపక్షాలు సూచించిన సలహాలను స్వీకరించి మార్పులు చేస్తామన్నారు. మంచి ఆశయంతో స్కిల్ సెంటర్లను రూపొందిస్తామన్నారు. యువతను గొప్ప మానవ వనరులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఎస్సీ, ఎస్టీ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు కృషి చేస్తామన్న మంత్రి శ్రీధర్ బాబు... ప్రతి జిల్లాలో కూడా స్కిల్ డెవలప్? మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. వృత్తి పరంగా కూడా కోర్సులను ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిరుద్యోగుల స్కిల్? ను పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యా శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్? ప్రభుత్వం ఏర్పడిన తరువాత దాదాపు 40 వేల ఉద్యోగాలను భర్తీచేశామన్నారు.

## వర్షాల ఎఫెక్ట్: బయట పేపర్ లీకులు.. లోపల వాటర్ లీకులు



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. బుధవారం సాయంత్రం నుంచి గురువారం ఉదయం వరకూ ఏకధాటిగా కురిసిన కుండపోత వర్షం కురిసింది. ఒకానొక దశలో ఒక గంటలోనే 11 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో ఢిల్లీ నగరంలోని చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల వరదలతో ఇళ్లు, వాహనాలు దెబ్బతిన్నాయి. మరోవైపు ఈ భారీ వర్షాలకు పార్లమెంట్ లాబీలో కూడా వాటర్ లీక్‌లు ఏర్పడ్డాయి. కాగా కేంద్రం ఇటీవలే కొత్తగా నిర్మించి ప్రారంభించిన పార్లమెంట్ భవనంలో అప్పుడే రూఫ్ నుంచి వర్షం నీరు లీకవుతుండటంతో విపక్షాలు మోడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. పార్లమెంట్ లాబీలో వాటర్ లీక్ అవుతున్న దృశ్యాలను కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ ఎక్స్ లో షేర్ చేయగా పలువురు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బయట పేపర్ లీకులు, లోపల వాటర్ లీకులు జరుగుతున్నాయని కామెంట్స్ చేస్తున్నారు.

మరోవైపు కాంగ్రెస్ నేతలు ఇటీవల రాష్ట్రపతి ఉపయోగించిన పార్లమెంట్ లాబీలో వర్షపు నీరు లీకవ్వడం.. అత్యవసర వాతావరణ స్థితి ఎత్తి చూపుతోందన్నారు. ఈ అంశంపై లోక్‌సభలో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

# సుప్రీంకోర్టు తీర్పు.. మంద కృష్ణమాదిగ భావోద్వేగం

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సమర్థిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి లోనయ్యారు. సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలుపుతూ మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మా 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందని తెలిపారు. ఈ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని మోడీ చొరవ తీసుకున్నారని పేర్కొన్నారు.

ప్రత్యేకంగా మోడీ, అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణకు కృషి చేసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నామన్నారు. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు



వేయబోతుందని.. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యం- కానుందన్నారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొత్త నోటిఫికేషన్లు రద్దు చేసి రీనోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణకు భారీ వర్షాలు.. ఎల్లో అలర్ట్ వార్నింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 2024, ఆగస్ట్ ఒకటో తేదీ సాయంత్రం తర్వాత పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని.. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని వార్నింగ్ ఇచ్చింది వెదర్ డిపార్ట్ మెంట్.ఇక హైదరాబాద్ సిటీలోనూ మోస్తరు వానలు పడతాయని.. సిటీ శివారు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో జల్లులు పడతాయని వెల్లడించింది వాతావరణ శాఖ. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా ఉంటాయని.. వర్షం సమయంలో చెట్ల కిందకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది.ఆగస్ట్ ఒకటి నుంచి ఆగస్ట్ 4వ తేదీ వరకు తెలంగాణ తోపాటు హైదరాబాద్ సిటీలోనూ ఇలాంటి



వాతావరణమే ఉంటుందని.. అక్కడక్కడ భారీ వ ర్షాలు.. మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరు వానలు.. ఇంకొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో జల్లులు పడతాయని వివరించింది వాతావరణ శాఖ. నైరుతి రుతుపవనాలు వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 364 మిల్లీమీటర్లుగా ఉంటే..

ఇప్పటి వరకు 461 మిల్లీమీటర్ల వర్షపాతనం నమోదైం ది.. ఇది సాధారణం కంటే 27 శాతం అధికంగా అని స్పష్టం చేసింది హైదరాబాద్ వాతావరణ శాఖ.

# ప్రకృతి విపత్తును.. రాజకీయం చేయొద్దు : ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**హైదరాబాద్ పెన్ పవర్:**వయనాడ్ దుర్ఘటనకు రాహుల్ గాంధీ కారణం అన్నట్లు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ప్రకృతి విపత్తును రాజకీయం చేయొద్దని హితవు పలికారు.గడిచిన 10 ఏళ్ల బీజేపీ హయాంలో ఎన్నో రైలు ప్రమాదాలు జరిగి వందల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. ఆ ప్రమాదాలకు బాధ్యత వహించి ఎవరు రాజీనామా చేస్తారో బీజేపీ అధిష్టానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత కోసం ఏటా రైల్వేశాఖ 20 వేల కోట్లు ఖర్చు చేస్తుంది.. కానీ ఆ 20 వేల కోట్లు ఎటుపోతున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు వంశీకృష్ణ. రైలు ప్రమాదాలకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ లు రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు వంశీకృష్ణ.

# ఈ పండు తింటే షుగర్ తో పాటు కొవ్వు తగ్గి ... బరువు తగ్గుతారు..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇప్పుడు రోడ్ల పక్కన ఎక్కడ చూసినా... ఆకుపచ్చ రంగులో యాపిల్ పండ్లను పోలిన పండ్లే కనిపిస్తున్నాయి. ఒకప్పటి కంటే ఇప్పుడు ఆ పండ్లు విరివిగా దొరుకుతున్నాయి. అవే పియర్ పండ్లు, తక్కువ తీపితో రుచిగా ఉండే పియర్ పండ్లను తింటే... బరువు తగ్గడమే కాదు, టైప్- 2 డయాబెటిస్, గుండె జబ్బులు కూడా తగ్గుతాయట. వాటిలో ఉండే ఫైబర్ వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. 178 గ్రాముల పియర్ పండులో 101 క్యాలరీలతోపాటు 27 గ్రాముల కార్బోహైడ్రేట్స్ ఉంటాయి.

యాపిల్? పండులాగే.. చక్కటి రుచితో పాటు ఆరోగ్యాన్నీ అందిస్తాయి. పియర్ పండ్లు. ఎవరైనా వీటిని తినొచ్చు. అందుకే వీటిని సూపర్ ఫుడ్స్ పిలుస్తారు. పియర్స్ పండులో క్యాల్షియం, పాలేటి, ఐరన్ పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ %జ. ఖ.ఖ%. ఉంటాయి. అలాగే బీటాకెరోటిన్, బ్యూరెయిన్ రెటినాల్ కూడా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. రెగ్యులర్? గా పియర్స్ తినడం వల్ల బరువు తగ్గుతున్నట్లు, టైప్-2 డయాబెటిస్ గుండె జబ్బుల వంటివి నయమవుతున్నట్లు పరిశోధనలో తేలింది.

**డయాబెటిస్ కి చెక్**

డయాబెటిస్ ఉన్న వాళ్లు అన్నిరకాల పండ్లు తినకూడదు, కానీ పియర్స్ మాత్రం తక్కువ కార్బోహైడ్రేట్స్, తక్కువ క్యాలరీలు. ఎక్కువ ఫైబర్ (పీచు పదార్థం)తో అందరూ తినేందుకు వీలవుతుంది. పైగా ఇందులో మన శరీరంలో విషవ్యర్థాల్ని తొలగించే యాంటీ అక్సిడెంట్స్ ఫ్లేవనాయిడ్స్ కూడా ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవాళ్లలో ఒకవేళ హై బ్లడ్ షుగర్ లెవెల్స్? ను నార్మల్?స్థాయికి తీసుకురాలేకపోతే తీవ్ర ఆనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. రెగ్యులర్ ట్రీట్ మెంట్, సరైన ఆహారం, ఎక్సర్? సైజ్ వంటివి చేస్తుంటే అధిక బరువు తగ్గడమే కాకుండా... షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉంటాయి. పియర్స్ లో ఉండే ఫైబర్ వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అలా బాడీ వెయిటీ కంట్రోల్లో ఉంటుంది.

**బరువు తగ్గించే పియర్? పండు**

పియర్స్? లో ఎక్కువ భాగం నీళ్లు, పీచు మాత్రమే ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే.. పొట్టనిండిపోయిన పీలింగ్ కలుగుతుంది.. దాంతో వేరే ఆహార పదార్థాలు తినలేరు. ఫలితంగా బరువు పెరిగే ప్రమాదం తప్పుతుంది. ఈ పండ్లలోని పెక్టిన్ అనే పదార్థం... పియర్స్ ను త్వరగా జీర్ణం కాకుండా చేస్తుంది. ఇటీవల జరిగిన సర్వే ప్రకారం... రోజుకు రెండు పియర్స్ తినేవాళ్లకు చుట్టూ ఉండే కొవ్వు తగ్గి.. నడుం సైజ్ 1.1 ఇంచులు (2.7 సెంటీమీటర్లు) తగ్గిందట.

**జాగ్రత్తలు**

టేస్ట్ బాగున్నాయి కదా అని ఫియర్స్ పండ్లను మరీ ఎక్కువగా తినకూడదు. రోజుకు రెండు కంటే ఎక్కువ పండ్లను తింటే.. కడుపులో గ్యాస్, ఉబ్బరం, కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు అవకాశం ఉంది. మరి పియర్? పండ్లను మితంగా తిని ఆరోగ్యాన్ని కాపాడుకోండి..

# స్కిల్ వర్సిటీ తేవడం గర్వించ దగ్గ విషయం: యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**యువతను బీఆర్ఎస్ పట్టించుకోలేదన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ వర్శిటీ బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బడ్జెట్ పై బీఆర్ఎస్ నేతలవి చిల్లర మాటలని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందన్నారు. స్కిల్ వర్శిటీ బిల్లుతో యువత నైపుణ్యం బయటకు తీయొచ్చన్నారు. ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తుందన్నారు యెన్నం. ప్రతి జిల్లాలో అనుబంధ క్యాంప్ ఏర్పాటు చేస్తుందని చెప్పారు. స్కిల్ వర్శిటీ తేవడం గర్వించ దగ్గ విషయం అన్నారు. బిల్లుకు మద్దతిచ్చిన బీజేపీకి ధన్యవాదాలు తెలిపారు. స్కిల్ వర్శిటీ బిల్లు సందర్భంగా.. త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. అసెంబ్లీలో యంగ్ ఇండియా స్కిల్ వర్శిటీ బిల్లును ప్రవేశ పెట్టిన శ్రీధర్ బాబు.. జాబ్ క్యాలెండర్ ప్రకారం రాబోయే రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలివ్వాలంటే సాధ్యం కాదని చెప్పారు. ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధిని కల్పిస్తామని చెప్పారు. టీజీపీఎస్ పీఎస్ నీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేశామని తెలిపారు

# అయ్యో పాపం : ఎంతో మందిని రక్షించాడు.. ఇతను మాత్రం చనిపోయాడు.. 293కి చేరిన మృతులు





**హైదరాబాద్ పెన్ పవర్:**వయనాడ్ లోని ముండక్కై, చూరల్ మలలో ఆర్మీ సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ చేస్తోంది. మంగళవారం తెల్లవారుజామున కేరళలో కొండచరియాలు విరిగిపడి ప్రకృతి బీభత్సం సృష్టించింది. గురువారం నాటికి మృతుల సంఖ్య 293 మందికి చేరుకుంది. బుధవారం రెస్క్యూ టీంలు 1000మందిని కాపాడారు. 200 మంది గాయపడ్డారు.. మరో 240 మంది గల్లంతయ్యారు. డిజాస్టర్ మానేజ్‌మెంట్ గ్రూపులు కమాండ్ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. విలనాగడ్ ప్రాంతంలో వరదలో చిక్కున్న వారిన కాపాడిన మాథ్యూ నీటిలో కొట్టుకుపోయాడు. మాథ్యూ కులంతింకల్ (58) స్థానికంగా స్కూల్ టీచర్. నెడుతరియిల్ సిన్సే అనే పరుగింటి వారిని కాపాడి.. మాథ్యూ కొట్టుకుపోయాడు. అతనికి భార్యా, ఐదుగురు పిల్లలు ఉన్నారు. సహాయక బృందాలు గురువారం మంజచీలిలో మాథ్యూ మృతదేహాన్ని రికవరీ చేసుకున్నాయి. పోస్ట్ మార్టం అనంతరం విలంగాడ్ లోని సెయింట్ జార్జ్ చర్చ్ శ్మశాన వాటికలో మాథ్యూ అంత్యక్రియలు నిర్వహించారు.

# స్కిల్ వర్శిటీలో 17 కోర్సులు..ఈ ఏడాది నుంచే ట్రైనింగ్


**హైదరాబాద్ పెన్ పవర్:**రాజీవ్ హయాంలోనే ఐటీ రంగం డెవ్ లప్ అయ్యిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. స్కిల్ వర్శిటీపై చర్చ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. రాజీవ్ గాంధీ యువతకు స్కిల్స్ పెంచేందుకు కృషి చేశారని తెలిపారు. హైదరాబాద్ లో ఐటీ రంగానికి రాజీవ్ పునాదులు వేశారన్నారు. రాజీవ్ హయాంలోనే మాదాపూర్ లో ఐటీ కంపెనీలు ప్రారంభం అయ్యాయని తెలిపారు.



**రేవంత్ రెడ్డి కామెంట్స్:**

- పాలనలో రాజీవ్ గాంధీ పారదర్శకత చూపించారు
- అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు తీసుకెళ్లింది కాంగ్రెస్సే
- దేశ విదేశాల్లో యువత ఐటీ రంగంలో సత్తాచాటుతున్నారు
- నాడు రాజీవ్ తీసుకున్న నిర్ణయాలే ఈ విజయానికి కారణం
- గత కాంగ్రెస్ ప్రభుత్వాలు జిల్లాకో వర్సిటీని ఏర్పాటు చేశాయి
- యూపీఏ హయాంలోనే రాష్ట్రంలో ఐటీ అనేక సంస్థలు,వర్శిటీలు ఏర్పాటు
- కాంగ్రెస్ హయాంలోనే ఇంజినీరింగ్ కాలేజీలు ఏర్పాటు
- ఉత్తర తెలంగాణ నుంచి ఇప్పటికే గల్ఫ్ దేశాలు వలసలు
- స్కిల్స్ లేకపోవడం వల్లే కార్మికులు గల్ఫ్ దేశాలకు వలసలు
- నిరుద్యోగ యువతకు స్కిల్స్ నేర్పేందుకు కృషి చేస్తున్నాం
- యంగ్ ఇండియా పేరుతో స్కిల్ వర్శిటీ ఏర్పాటు చేస్తాం
- మహాత్మ గాంధీ స్ఫూర్తితో స్కిల్ వర్శిటీ ఏర్పాటు చేస్తున్నాం
- యంగ్ ఇండియా స్కిల్ వర్శిటీలో 17 కోర్సులు..
- యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంపొందిస్తున్నాం
- ఏడాదికి కనీస ఫీజు రూ.50 వేలు ఉంటుంది
- అవసరమైతే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తుంది
- ముచ్చెర్లలో 57 ఏకరాల్లో స్కిల్ వర్శిటీకి భూమి పూజ
- 100 కోట్ల రూపాయలతో ఇవాళ సాయంత్రం 4 గంటలకు భూమి పూజ
- ఒక్కరోజు వేస్ట్ చేయకుండా 6 కోర్సులు స్టార్ట్ చేస్తాం.
- ఈ ఏడాది నుంచి 2 వేల మందికి శిక్షణ ఇస్తాం
- ప్రారంభం కానున్న ఈ కామర్స్, బ్యాంకింగ్ లో ట్రైనింగ్స్
- స్కూల్స్,కాలేజీల్లో యువత డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారు
- యువత స్కిల్స్ పెంచుకుని ప్రపంచంతో పోటీ పడాలి
- కీలకమైన అంశంపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్ష నాయకుడు సభలోలేడు
- మరో రెండు రోజులు సభ నిర్వహణకు మేం సిద్ధం
- ప్రతిపక్షం ఎందుకు ఇలా వ్యవహరిస్తుందో తెల్వదు
- అక్కలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తారా?
- వాళ్లను నేను సొంత అక్కల్లా భావిస్తున్నా
- ఇపుడు రాజకీయాలు చేయొద్దు
- మంత్రి సీతక్కపై సోషల్ మీడియాలో అవమానకరంగా దుష్ప్రచారం చేశారు
- సీతక్కపై బీఆర్ఎస్ నేతల మీమ్స్ చూస్తే చెప్పుతో కొడతారు
- ఆదివాసి బిడ్డను అవమానిస్తే ఊరుకుందామా.
- కేటీఆర్,హరీశ్ లను నమ్మిన సొంత చెల్లలే తీహార్ జైల్లో ఉంది
- సునీతా,సబితా ఇంద్రారెడ్డి కోసం నేను కొట్లాడినా
- వాళ్లను నమ్మొద్దని అక్కలకు చెబుతున్నా
- నన్ను నమ్ముకున్నా అక్కలు ఇవాళ మంత్రులుగా ఉన్నారు
- దళిత స్పీకర్ ముందు కూర్చోలేక సభ నుంచి వెళ్లిపోయారు

## ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించింది.. సుప్రీం తీర్పు చారిత్రాత్మకం: దామోదర రాజనర్సింహా



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్నోఏళ్ల పోరాటం ఫలించిందన్నారు మంత్రి దామోదర రాజనర్సింహా.. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. సుప్రీం తీర్పును స్వాగిస్తున్నామని చెప్పారు. సుప్రీం తీర్పుకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు దామోదర.. రాష్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణలో సీఎం రేవంత్ చొరవ ఉందన్నారు. తీర్పుకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది పోరాటం చేశారన్నారు.ఎస్సీ వర్గీకరణ పై బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఎస్సీ వర్గీకరణపై చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్ ఆందోళనలు చేయడం కరెక్ట్ కాదన్నారు. దండోర ఉద్యమానికి అందరూ మద్దతిచ్చారని.. సుప్రీం తీర్పును ప్రతి ఒక్కరు స్వాగతించాలని చెప్పారు. మరో వైపు బీఆర్ఎస్ సభ్యులు సభలో ఆందోళన చేస్తున్నారు. వీ వాంట్ జస్టిస్ అంటూ నిరసనలు చేస్తున్నారు. దీంతో స్పీకర్ సీరియస్ అయ్యారు. వర్గీకరణ తప్ప ఏ విషయంపై మాట్లాడినా మైక్ కట్ చేస్తామని చెప్పారు.

## ప్రకృతి విపత్తును.. రాజకీయం చేయొద్దు : ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**హైదరాబాద్ పెన్ పవర్:**వయనాడ్ దుర్ఘటనకు రాహుల్ గాంధీ కారణం అన్నట్లు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ప్రకృతి విపత్తును రాజకీయం చేయొద్దని హితవు పలికారు.గడిచిన 10 ఏళ్ల బీజేపీ హయాంలో ఎన్నో రైలు ప్రమాదాలు జరిగి వందల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. ఆ ప్రమాదాలకు బాధ్యత వహించి ఎవరు రాజీనామా చేస్తారో బీజేపీ అధిష్టానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల భద్రత కోసం ఏటా రైల్వేశాఖ 20 వేల కోట్లు ఖర్చు చేస్తుంది.. కానీ ఆ 20 వేల కోట్లు ఎటుపోతున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు వంశీకృష్ణ. రైలు ప్రమాదాలకు బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ లు రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు వంశీకృష్ణ.